## 21

# మీరు దీన్ని చేయగలరు

## (10:32-39)

10వ అధ్యాయం చివరిలో తన పాఠకులు తప్పిపోరన్న విశ్వాసమును గ్రంథకర్త వ్యక్తం చేస్తున్నాడు (చూడు 39 వ.). వారు అదే నిశ్చయతను పంచుకోవాలని అతడు కోరుకుంటున్నాడు. వారి గురించి అతనికి ఎందుకంత నిశ్చయత కలిగింది? వారు ఎందుకు విశ్వాసంతో, భరోసాతో (నమ్మకంతో) ఉన్నారు? 32 నుండి 39 వచనాల్లో కొన్ని కారణాలు మనకు కనబడుతున్నాయి.

ఈ వాక్య భాగం గురించి ఆలోచిస్తుండగా ఒక భావన నా మనస్సులో మెదిలింది. ఒక అథ్లటిక్ కోచ్ తమ ముందున్న పెద్ద పోరాటమును బట్టి తన బృందంలోనివారిని ప్రోత్సహిస్తున్నాడు.[1] ఆ పందెమును ఎలాగైనా గెలవాలని చెప్తూ, "మీరు దీన్ని చేయగలరు! అవును ఇది మీకు సాధ్యమే! మీరు ఎన్ని పరుగు పందెములలో గెలిచారు. ఇప్పుడు కూడ గెలుస్తారు. గెలవాలంటే మీకు ఏం కావాలో ఆలోచించండి. మీరు చేయగలరు అనే నమ్మకం మీకు కావాల్సింది. దీని సంగతి ఏంటి? మీరు నమ్ముతున్నారా?" అని అంటున్నాడు. నా ఊహ ప్రకారం వారు కూడ "అవును! అవును! అవును!" అని చెప్తుంటారు.

బోధకునికి రెండు రకాల పని ఉందని చెపుతారు: బాధనొందినవారిని ఆదరించడం మరియు విశ్రాంతిగానున్నవారిని బాధించడం. అలాగే హెబ్రీయులకు 10:26–31లో "విశ్రాంతిగానున్నవానిని బాధిస్తుండగా," 32–39లో "బాధపడుతున్నవారిని ఆదరిస్తున్నాడు" గ్రంథకర్త. పైన చెప్పబడిన సాదృశ్యంలో కోచ్ వలెనే అదే విధమైన అంశాలు ఇయ్యబడ్డాయి. హెబ్రీ క్రైస్తవుల పోరాటములో వారికి అవసరమైంది దేవుని సహాయం. వారు నమ్మకస్థులుగా ఉండడానికి నాలుగు కారణాలు కనబడుతున్నాయి. అంతేగాకుండ మీరు "నమ్మకస్థులైయుండాలి" అని వారు చెప్పబడ్డారు.

### "మీరు *ఎరిగియున్న* దానినిబట్టి" (10:32, 34)

ఈ పత్రికను అందుకున్న క్రైస్తవులు "వెలిగింపబడినవారు" (32 వ.). "క్రీస్తు సువార్త మహిమ వెలుగు" (2 కొరింథీయులకు 4:4) వారి హృదయములలో వెలిగింది. వారు తెలుసుకోవాల్సిన ఒక విషయమేమంటే, వారికి మరి శ్రేష్ఠమైనది, స్థిరమైనదియైన స్వాస్థ్యమున్నదని ఎరుగవలెను (హెబ్రీయులకు 10:34). గతంలో సత్యము వారిని ప్రోత్సహించింది. అలాగే కొనసాగుట వారిని ప్రోత్సహిస్తుంది.

### "మీరు *చేసిన* దానిని బట్టి" (10:32–35)

హెబ్రీ పాఠకులు "జ్ఞాపక ముంచుకోవాల్సి" ఉంది (32 వ.). జ్ఞాపకాలు ఒక్కోసారి శాపంగా ఉంటాయి. ఒక్కోసారి ఆశీర్వాదకరంగా ఉంటాయి. హెబ్రీ పాఠకులు ఎదుర్కొన్న హింసను గురించి ఈ వాక్యభాగం జ్ఞాపకం చేస్తుంది (32–34ఎ వచనాలు).[2] ఈ

సమయంలో వారు నమ్మకస్తులైయున్నారు. ఎందుకంటే, మేలైనది వారికి రాబోవుతుందని వారు అర్థం చేసుకున్నారు (34బి వ.). వారు దీన్ని విస్మరించకుండ ప్రోత్సహించబడ్డారు (35 వ.). ప్రతికూల పరిస్థితుల్లోనూ వారు నమ్మకస్థులైయున్నారు. కాబట్టి మున్ముందు ఇలాగే ఉండగలరు.

### "మీకు చేయబడిన వాగ్దానమును బట్టి ..." (10:35, 36)

నమ్మకత్వమును బట్టి మనకు గొప్ప బహుమానము ఉందని 35వ వచనంలో మనం గుర్తు చేయబడ్డాము. వారు ఇంకనూ నమ్మకముగా ఉంటే, "వారు వాగ్దానము పొందుతారని" 36వ వచనంలో హెబ్రీ పత్రిక చదువర్లు ప్రోత్సహించబడ్డారు.

ఇంతకు ముందు కోచ్ తన బృందం వారిని పరుగు పందెము నిమిత్తము ప్రోత్సహిస్తున్న సాదృశ్యాన్ని చూశాము. 36వ వచనమును చూచినప్పుడు, ఆ కోచ్ తన బృందము ఓడి పోవడం చూచి వారిని ప్రోత్సహించడమును చూడగలము. "విడిచిపెట్టవద్దు" అని గ్రంథకర్త ప్రోత్సహిస్తున్నాడు. "మీరు దీన్ని చేయగలరు." క్రైస్తవులకు కావాల్సింది "ఓర్మి" (36 వ.). ఓర్మి అనే పదం "*hupomone*" అను సంయుక్త పదం నుండి వచ్చింది. దీనికి "అలాగే నిలిచియుండడం" అనే అర్థం. ఒక వ్యక్తికి తన భారమును (లేదా బాధ్యతను) విడిచి పెట్టడం లేదా వహించడం అనే రెండు రకాలు ఉంటే, ఓర్చుకునే వ్యక్తి దాన్ని వహిస్తూనే ఉంటాడు. దాని అసలు పాఠకులు క్రైస్తవ్యంను విడిచిపెట్టే యోచనలో ఉన్నారు. ఇందుకు, "విడిచిపెట్టవద్దు!" మీరు విడిచిపెట్టకపోతే మొదటిగా క్రైస్తవులయినందుకు నిత్యమైన బహుమానం మీకు ఉంటుంది" అని వారు ప్రోత్సహించబడుతున్నారు.

ఓర్మి అనేది తట్టుకోవడం లేదా సహనంతో ఉండడం కాదు. ఇక్కడ "ఓర్మి" అనేది "దేవుని చిత్తమును చేయడంలో" సమానార్థముగా ఎంచబడింది. పరిస్థితి ఏదయినా, దేవుని చిత్తమును చేయడం అనే నిశ్చయతకు సంబంధించి సూచనగా ఇది వాడబడింది.

### "మీ విశ్వాసమును బట్టి" (10:37-39)

10వ అధ్యాయం చివరి భాగం హబక్కూకు 2:3, 4 నుండి ఉదహరించబడింది. క్రీస్తుని రాకడ నిశ్చయము అని మరియు అందును బట్టి వాగ్దానము కూడ నిశ్చయము అని ఇక్కడ స్పష్టం చేయబడింది (హెబ్రీయులకు 10:37). విశ్వాసి "జీవించును" అని, అయితే "వెనుక తీయువానియందు" దేవునికి సంతోషం ఉండదని గ్రంథకర్త చెప్తున్నాడు (38 వ.). తన పాఠకులు నమ్మకస్థులైనవారు అని వారియందు గ్రంథకర్త ఇక్కడ విశ్వాసం వ్యక్తం చేస్తున్నాడు. వారు వెనుక తీయువారు కారు, కానీ నమ్మకత్వములో స్థిరులైయుంటారని అతడు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాడు (39 వ.)!

మన సంగతి ఏంటి? మనం నమ్మకస్థులమై యుంటామని దేవుడు మనలను ప్రోత్సహిస్తున్నాడు. "మీరు దీన్ని చేయగలరు" అని ఆయన చెప్తున్నాడు. మనమాయనకు సమీపస్థులమైయుంటే (చూడు హెబ్రీయులకు 13:5, 6). మనం విశ్వాసముతో జీవించగలం అని దైవావేశంగల వాక్యం చెప్తుంది. ఇందుకు మన ప్రతిస్పందన "అవును! అవును! అవును!" అనే ఉంటుంది కదా.

సూచనలు

[1]32 వచనంలోని "గొప్ప పోరాటము" అను పదం (*athlesis*) యొక్క గ్రీకు పదం పరుగు పందెమును సూచిస్తుంది (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 121). [2]12:4ను చూడు. ఈ హెబ్రీ క్రైస్తవులు భయంకర హింసను పొందారు. కాని వారు హతసాక్షులు కాలేదు.